## ప్రేమాలోకము

ఆయమ తెల్లవార్చుకొనె నంతకుముం దిటులైన నెంత వా
పోయెడిదో తదాత్మజుఁడు పుట్టెఁడుదుఃఖములో మునింగినన్
రాయఁడువోయి నాయని పరామరిసించినవాఁడు గాఁడు నా
రాయణ నాఁడు ఆలును గరంగిన వీతని యేడ్పు బెల్లునన్.

అందఱు వోవువారె యెవరైనఁ దిరంబుగఁ దిష్ఠవైచి కూ
ర్చుందురె ముందువెన్క లనుచుందు రెటైనను గన్నతల్లి కే
బంధువుసాటి రాఁడయినఁ బాపము పుణ్యము బంధుమిత్రులే
ముందల లొగ్గినన్ భువనముల్ దలక్రిందగుఁగాక నోత్తురా.

మాతృప్రేమకు నగ్గమై పసవు పద్మానాయఁ డేకాకియై
బీతుంగూరియుఁ గొన్ని నాళులు మనోవిభ్రాంతితోఁ గొన్ని నా
ళ్లే తెన్నుం బొడఁగాన కెందును నిబాయింపంగలే కెవ్వగో
చేతంబట్టినఁ గొన్ని నాళ్లు గడపెన్ జింతాకులస్వాంతుఁడై. ౭

కలకాలమ్మొకరీతి నిల్వదు మహా
కల్పంబులే గిట్టునన్
దలక్రిందైన మనుష్య మాతులకు ని
త్యం బేది ? రాయం డిటీ
వల మేనల్లుని జేరఁ జీరి తన పా
పం బెల్ల వాక్రుచ్చి క
న్నుల నీరొత్తె నిజమ్ముగా స్వకుల బం
ధుత్వంబు సామాన్యమా ? ౮

## ప్రేమాలోకము

అదలించిరి మోటుదొరల్
గదిమెన్ భిక్షాలు గుండెకా యగలంగన్
దుడ కానాయని హృదయము
చదివినవాఁ డొక్కఁడైన జతపడ కచటన్, ౨౮

## దేవాలయప్రవేశము

గావలెనని మాలమాదిగల గూపెట్టె
బాపుల 'నేక' మొనర్చెన్
దేవుఁడె లేఁడంట యెంత తిక్కలకొడుకో! ౨౯

ధనవంతు లన్న నుడుకుచుఁ
బనివాండ్రకు సమ్మె నేర్పి పై కెగవిడిచెన్
ధనమూలము కాదే జగ
మన వినఁడో వెఱ్ఱివెంగళప్పపుడైనన్. ౩౦

సరి దప్పి సామ్యవాదము
గుఱి దప్పి పరాయిసొలము గుఱిపడుచుండున్
నరుఁడే నారాయణుఁ డఁట
పరహింసయ నరకమంట పాపమితనికిన్. ౩౧

వాసొందు రేల మనలం
దేకువగల "లుల్లిగాఁడు" దిద్దునె సిడిపై
నూఁకుం డాపైఁ దేలును
గూశల ఫలమే మఁటంచుఁ గొందఱు వలుకన్. ౩౨

# ప్రేమాలోకము

పెట్టిపోయలేని పెండ్లాము మగఁ డయ్యొ
ఇంత బ్రతుకు బ్రతికి యెంతవడితిఁ
గొట్టి తిట్టనేల ? కొఱుత వ్రేయఁగ నేల ?
వలసినట్టు లింక మెలఁగ వచ్చు. ౧౫

భూములు బుట్ర లమ్ముకొని పోయెద మెచ్చటికైన నీవు నీ
స్వామియుఁగూడి ముచ్చటగ స్వర్గసుఖమ్ము లఁ బొద్దుపుచ్చుఁడీ
ప్రేమసుధానదిం గలఁత వెట్టితి వాత్మకృతైక దోష మీ
భూములు బుగ్గియైన విడిపోవున? నాశ మొనర్పకుండఁగన్.

ఈ వాగ్బాణము లాయమ
పూవుటెదఱ దూసి చన్న బొటఁబొటఁ గన్నుం
గ్రేవల నశ్రువు లురలెఱ
భావజ్ఞుల కిట్టిప ట్లుపాదేయంబుల్. ౧౬

రేకులు కందకుండ సవరించి ద్విరేఫము పూవుఁదేనియఱ
గైకొన నేర్చుఁగాని పతగంబు మరందము లాన నేర్చునే
ఆకలి బాబు కింతవఱ కన్నయొ? తమ్ముఁడో? తేలకున్నయీ
ప్రాకృతుఁ డాసుధామధుర భావమ దేక్రియ గుర్తెఱుంగెడిన్.

గొసగొని పాలకై పొదుగుఁగోయు దురాత్ముఁడు మంచిచెడ్డలన్
మసియయినన్ గణింపఁ డనుమానము లే దెద చేదువుట్టగా
విస మొలికించినాఁ డొరులువిన్నఁ జెవుల్ వాడిపించుకొందు రీ
పసరము తల్లక్రిందయి తపం బొనరించిన మోక్ష మబ్బునా?

